
ఉస్మానియా ఆస్పత్రిలో .. సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్


గోషామహల్‌లో.. రాష్ట్ర బీఆర్ఎస్ నందకిశోర్ వ్యాస్ బిలాల్


జ్ఞాన్‌ప్రకాష్ స్కూల్‌లో.. రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్‌జీ తదితరులు


గోల్కొండ కోట వద్ద.. కార్వాన్ ఎమ్మెల్యే

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అబిడ్స్, మెహిదీపట్నం, చార్మినార్ జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికార, అనధికార ప్రముఖులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచి పెట్టారు.
- అబిడ్స్, మెహిదీపట్నం, చార్మినార్ జోన్ల బృందం


అబిడ్స్‌లోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో.. సీజీఎం అమిత్ జే


నాంపల్లి హజ్‌హౌస్‌లో.. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఖాజా ముజీబుద్దీన్


మంగళ్‌హాట్ వనస్థలి స్కూల్‌లో.. స్కూల్ కరస్పాండెంట్ అంకిరెడ్డి


సరోజిని దేవి కంటి ఆస్పత్రిలో..


మహేష్‌నగర్‌లో.. ఠాకూర్ అమర్‌సింగ్, అసోసియేషన్ ప్రతినిధులు


వాటర్‌వర్క్స్ యూనియన్‌లో.. బోర్డు ఎస్సీ, ఎస్టీ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ


పురానాపూల్ చౌరస్తాలో ..


ఆగాపురా గౌతమ్‌మోడల్ స్కూల్‌లో.. డిప్యూటీ ఐఓఎస్ సత్యవతి, ప్రిన్సిపాల్ షమీలరెడ్డి


నోట్‌బుక్‌లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత పురుషోత్తమ్‌రావు


గుడిమల్కాపూర్‌లో ఎమ్మెల్సీ ప్రభాకర్ తదితరులు


కార్వాన్‌లో.. బీజేపీ నాయకుడు అమర్‌సింగ్ తదితరులు


వేడుకల్లో బీఆర్ఎస్ కార్వాన్ ఇన్‌చార్జి జీవన్ సింగ్


కైలాష్‌నగర్‌లో ఎమ్మెల్సీ ప్రభాకర్, నాగేష్ తదితరులు


మదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద..


మదీనా సర్కిల్‌లో ఇలియాస్ బుకారీతో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్


చార్మినార్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ


మోయిన్‌ఖాన్‌తో కలిసి కంచన్‌బాగ్ కార్పొరేటర్ అబ్దుల్ రెహ్మాన్


ఏఐఎంఐఎం(ఇంక్విలాబ్) పార్టీ ప్రతినిధులు కవి అబ్బాసీ, హమీద్ హుస్సేన్ సుత్తారీ


సిటీ సివిల్ కోర్టులో ..


కంచన్‌బాగ్ బీడీఎల్‌లో..


పురానాపూల్‌లో..


దబీర్‌పురా పోలీస్‌స్టేషన్‌లో..


లాల్‌దర్వాజా ఆలయం వద్ద జెండావిష్కరణలో చైర్మన్ పోసాని సురేందర్ ముదిరాజ్


ఉప్పుగూడలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఫహద్ బిన్ అబ్దాద్


పార్వతీనగర్‌లో.. ఆలే జితేంద్ర తదితరులు


భవానీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ..


విద్యశ్రీ స్కూల్‌లో..


అమృత క్యాజిల్‌లో..
యుగంధర్ గౌడ్ తదితరులు


రవీంద్రభారతిలో .. జూలూరు గౌరీశంకర్, దీపికారెడ్డి తదితరులు


అమరవీరుల స్థూపం వద్ద..


ఆజంపురాలోని ఐఐసీడీలో..


టోలిచౌకిలోని అనురాగ్ హ్యూమన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో...

క్లుప్తంగా

అలరించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



గోల్కొండ: తాము దేశం కోసం పోరాడే జవానులం, దొంగలను పట్టుకునే పోలీసులం అంటూ పోలీస్, జవాను వేషధారణతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. టోలిచౌకి రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజల వేషధారణలతో చిన్నారులు అలరించారు. పాఠశాల డీన్ ప్రియామనీష్, ప్రిన్సిపాల్ శశికళ తదితరులున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలి

గోల్కొండ: ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన గోల్కొండ ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి వైద్యాధికారులతో కలిసి ఆస్పత్రి థియేటర్, ఇన్‌పేషెంట్ వార్డుతో పాటు ప్రసూతి వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్‌తోపాటు ఇతర విభాగాలలో శుభ్రతపై తీసుకుంటున్న వివరాలను ఆయనకు వివరించారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ మహ్మద ఖాజా రవూఫ్ ఉద్దీన్,ఏఏఓ డాక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎన్‌ఎండీసీ సుస్థిర రిపోర్టు ఆవిష్కరణ


సుస్థిర రిపోర్టును ఆవిష్కరిస్తున్న ఎన్ఎండీసీ సీఎండీ సుమిత్ దేబ్

గోల్కొండ: దేశానికి కావాల్సిన అమూల్యమైన ఖనిజాలను అందిస్తూనే నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రకృతి సమతుల్యతను కూడా కాపాడుతుందని ఎన్ఎండీసీ సీఎండీ సుమిత్ దేబ్ అన్నారు. గురువారం ఆయన మాసబ్‌ట్యాంక్‌లోని ఎన్ఎండీసీ కార్యాలయంలో కంపెనీ సుస్థిర రిపోర్టును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రిపోర్టు ఎన్విరాన్‌మెంట్, సోషల్ అండ్ గవర్నెన్స్ సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు. కంపెనీ ప్రధానమైన 9 అంశాలపై ఇది రూపొందించబడిందని ఆయన అన్నారు. అమితవ్ ముఖర్జీ, సీవీఓ. దిలీప్‌కుమార్ మెహంతీ, విశ్వనాథ్ తదితరులున్నారు.

గంజాయి విక్రేతల రిమాండ్

చాంద్రాయణగుట్ట: గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని ఛత్రినాక పోలీసులు గురువారం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 9.315 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన చందన్ నవీన్ ఆలియాస్ చందన్ (32) ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిర్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. హైదరాబాద్‌తో పాటు దాని పరిసరాల్లో గంజాయి డిమాండ్ ఉందని అవసరమైన వారికి గంజాయిని విక్రయించి సులభంగా డబ్బులను సంపాదించాలని పథకం వేశాడు. హైదరాబాద్‌లో నివాసముండే స్నేహితుడు సుల్తాన్ మాలిక్ (26)ను గంజాయి విక్రయం ప్లాన్‌ను వివరించాడు. అనంతరం చందన్ నవీన్ ఒడిశాకు చెందిన బాబులాల్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి సుల్తాన్ మాలిక్ సాయంతో అవసరమైన వినియోగదారులకు అధిక ధరలకు విక్రయించేందుకు గంజాయిని హైదరాబాద్‌కు రవాణా చేశాడు. ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలో చందన్ నవీన్, సులాన్ మాలిక్‌లు గంజాయిని విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దక్షిణ మండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛత్రినాక పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చందన్ నవీన్, సుల్తాన్ మాలిక్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 9.315 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం ఛత్రినాక పోలీసులకు అప్పగించారు. దీంతో ఛత్రినాక పోలీసులు ఇద్దరిని అరెస్ట్, గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

అక్షరాభ్యాసం

గౌలిపురా: వాల్మీకినగర్‌లోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో సరస్వతీ మాత పుట్టిన రోజు సందర్భంగా గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య వక్త, సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యకారని సభ్యుడు, భాగ్యనగర్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ రూప్‌రాజ్ మాట్లాడుతూ.. అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులపైన సరస్వతీ మాత కృప ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ప్రధానాచార్యులు సరిత, ఆచార్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

చార్మినార్: మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర ఆలయ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించే సర్వసతి దేవీ పూజా కార్యక్రమాల్లో భాగంగా గురువారం సరస్వతి దేవీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకుని బెంగాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగే ఈ పూజలో బెంగాలీ మహిళా భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ఆకు పచ్చ దుస్తులు ధరించి పూజల్లో పాల్గొంటారు. మొదటి రోజు జరిగిన పూజా కార్యక్రమంలో మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య పాల్గొన్నారు. ముగింపు రోజైన ఈ నెల 28న సరస్వతి దేవీ విగ్రహాన్ని సామూహిక ఊరేగింపుగా హుస్సేన్‌సాగర్‌కు తరలిస్తారు. మీరాలంమండి నుంచి బయలు దేరే ఊరేగింపు కోట్ల అలీజా, కాలీకమాన్, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా, అఫ్జల్‌గంజ్, అబిడ్స్ మీదుగా హుస్సేన్‌సాగర్‌కు తరలించి నిమజ్జనం చేస్తారు.


పూజలో పాల్గొన్న గాజుల అంజయ్య

హిస్టరీ గైడ్ సేవలు వెలకట్టలేనివి

గోల్కొండ: గోల్కొండ కోట హిస్టరీ గైడ్స్ పర్యాటకులకు చేస్తున్న సేవలను వెలకట్టలేమని గోల్కొండ కోట హిస్టరీ గైడ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మహ్మద్ హర్షద్ అన్నారు. గురువారం గోల్కొండ కోట వద్ద హిస్టరీ గైడ్స్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత మంది హిస్టరీ గైడ్స్ దశాబ్దాలుగా పని చేస్తున్నారని కోటకు వచ్చేపర్యాటకుల సంఖ్య పెరుగుతున్నా కూడా వీరి ఆదాయం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుందన్నారు. ప్రభుత్వం వీరికి సరైన రీతిలో ప్రోత్సహించి గౌరవ వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు.

బ్రాహ్మణ చిన్నారులకు ఉపనయనం



చార్మినార్: వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ 19 మంది బ్రాహ్మణ చిన్నారులకు ఉపనయనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దక్షిణ భారతీయ కన్యా కుబ్జ బ్రహ్మణ సమితి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ ఉపనయనం కార్యక్రమానికి పలువురు అధికార, అనధికార ప్రముఖులు, వేద పండితులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉప్పుగూడలోని సమితి కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. సమితి అధ్యక్షులు రాం కుమార్ తివారీ, ఉపాధ్యక్షులు రాకేశ్ తివారీ, ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్ పాండే తదితరులు పాల్గొని ఉపనయనానికి హాజరైన చిన్నారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులకు తగిన ఏర్పాట్లు చేశారు.